క్లుప్తంగా

డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ

జడ్చర్ల: స్థానికంగా ఉన్న ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సీఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డ్రైవింగ్(లెర్నింగ్) లైసెన్స్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సమావేశానికి తరలిన నాయకులు



మహమ్మదాబాద్: పరిగి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల మహాసభకు ఉమ్మడి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల నుంచి భారీసంఖ్యలో నాయకులు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి రాష్ట్ర ముదిరాజ్ నాయకుడు కాసానిజ్ఞానేశ్వర్ వచ్చినట్లు నాయకులు వివరించారు. కొమిరె లక్ష్మయ్య, చెంద్రయ్య, గోపాల్, గిరమోని శ్రీను, చెంద్రయ్య, కేశవులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శౌర్య జాగరణ యాత్ర



చిన్నచింతకుంట: మండలకేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ ద్విచక్ర వాహన యాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో హనుమాన్ చాలీసా పఠనం చేశారు. భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేశారు. పరిషత్ అఖిల భారత సహ కార్యదర్శి సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు జి. చంద్రయ్య, సభ్యులు రాచాల జనార్దన్, శివన్న, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

దేవరకద్ర: మండలానికి చెందిన పలువురు కమ్యూనిస్టు, కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. భూత్పూర్‌లో జరిగిన ప్రధాని మోదీ సభ నేపథ్యంలో చర్యలు చేపట్టారు. సీపీఐ(ఎంఎల్) నియోజకవర్గ కార్యదర్శి సీహెచ్ రాంచందర్, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ కన్వీనర్ గోపాల్ తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

హన్వాడ: ప్రధానమంత్రి సభ నేపథ్యంలో మండల పరిధిలోని పలువురు కాంగ్రెస్ నాయకులను ఆదివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మండల అధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

దళితబంధు యూనిట్లు మంజూరు చేయండి

మహబూబ్‌నగర్ రూరల్: తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాటం చేశామని, కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం నుండి ఎటువంటి సంక్షేమ పథకం అందలేదని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి అన్నారు. అర్హులైన తమకు దళితబంధు యూనిట్లు మంజూరు చేయాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అరేందర్, జిల్లా అధికార ప్రతినిధి రవికుమార్ పాల్గొన్నారు.

కరువును పారదోలారు



శాఖాపూర్ వద్ద చెక్‌డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

● ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకుల: పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయించిన సీఎం కేసీఆర్ కరువును పారదోలారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గౌరిదేవిపల్లి వద్ద పెద్దవాగులో రూ.2.35కోట్లతో నిర్మించిన కాజ్‌వేను ప్రారంభించారు. శాఖాపూర్ వద్ద పెద్ద వాగులో రూ.4.79కోట్లతో నిర్మించే చెక్‌డ్యాంకు శంకుస్థాపన చేశారు. పొన్నకల్‌లో మైనార్టీ కామన్ హాలు, శివాలయం వద్ద మరో కామన్‌హాలును ప్రారంభించారు. రూ.63లక్షలతో దుబ్బపల్లి బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రాచాల వద్ద వాగులో రూ.6.67కోట్లతో నిర్మించనున్న చెక్‌డ్యాం పనులకు శంకుస్థాపన చేశారు. మన ఊరు, మన బడి కింద పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తి కావడంతో ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్నామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రయ్యసాగర్, వైస్ ఎంపీపీ రాధిక, విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత..

భూత్పూర్: అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ.3లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కును గ్రామానికి చెందిన గొడుగు నారాయణకు ఆదివారం అందజేశారు. మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజ, ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి, షాకీర్ పాష తదితరులు ఉన్నారు.

సెర్ప్‌భవనం నిర్మాణానికి భూమిపూజ



సెర్ప్ ఎంప్లాయిస్ భవనానికి భూమి పూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సెర్ప్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం భూమిపూజ చేశారు. క్రిష్టియన్‌పల్లిలో జరిగిన కార్యక్రమంలో ఏపీడీ శారద, డీపీఎంలు నాగమల్లిక, సలోమి, సుదర్శన్, నాగరాజు, మాధవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు..

న్యూటౌన్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆదివారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో సామాజిక కార్యకర్త తయ్యబ్‌తోపాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. మున్సిపల్‌చైర్మన్ నర్సిములు, రెడ్ క్రాస్ చైర్మన్‌నటరాజ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ఫ్రూట్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు బీఆర్‌ఎస్ లో చేరారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆదివారం మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 43వ వార్డు రాంనగర్ హైస్కూల్ నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు నిర్మించనున్న సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులకు భూమిపూజ, 24వ వార్డు రామయ్యబౌలిలో సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. 42వ వార్డు వేపురిగేరిలో అండర్ గ్రౌండ్ పైపులైన్, సీసీ రోడ్ల పనులకు, మోటార్‌లైన్‌లో సీసీరోడ్డు, డ్రెయినేజీ, న్యూటౌన్‌లో సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులకు భూమిపూజ చేశారు. అంబేడ్కర్‌నగర్‌లో బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు.

విజేతలకు ట్రోఫీలు అందజేసిన మంత్రి..

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని నూతన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీలో గెలుపొందిన క్రీడాకారులను ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభినందించి ట్రోఫీలు అందజేశారు. సంఘం కార్యదర్శి ఎల్.రవికుమార్, కోచ్ సునీల్‌కుమార్, పీడీ, పీఈటీలు వేణుగోపాల్, జగన్‌మోహన్‌గౌడ్, రామేశ్వర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

నవాబుపేట: మండలంలో ఆశావర్కర్ల సమ్మె కొనసాగుతోంది. ఆదివారం దీక్ష శిబిరంలో విధుల నిర్వహణకు సంబంధించిన బ్యాగులు ఉంచి నిరసన తెలిపారు. నిర్మల, మాధవి, శ్రీమతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. దీక్షకు నియోజకవర్గం బీఎస్పీ నాయకులు మద్దతు పలికారు.

జడ్చర్ల: ఆశావర్కర్లు ఆదివారం కళ్లకు నల్లని గుడ్డలతో గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సాంబశివుడు డిమాండ్ చేశారు. ఆదివారం సమ్మెకు మద్దతు పలికి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో కళ్లకు గంతలతోనిరసన వ్యక్తం చేస్తున్న ఆశ వర్కర్లు

మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

మిడ్జిల్: మండలంలో మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ఆదివారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. మత పెద్దలు మహబూబ్, గౌస్, జహీర్, హకీంపాషా, కలీమ్, తాహేర్, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



చెత్తను వేరుచేసే స్వచ్ఛ సెంటర్ ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కోయిల్‌కొండ ఎక్స్‌రోడ్డు సమీపంలోని డంపింగ్ యార్డులో అత్యాధునిక పద్ధతిలో చెత్తను వేరు చేసేందుకు రూ.ఐదు కోట్లతో నిర్మించిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్‌ఎఫ్) స్వచ్ఛ సెంటర్‌ను ఆదివారం రాత్రి రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, 32వ వార్డు కౌన్సిలర్ సాదతుల్లా, డీఈఈ బెంజమిన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు రోహిత్, శ్రవణ్‌కుమార్, రాజశేఖర్, చందురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘పాలమూరు’తో ప్రతి గ్రామానికి సాగునీరు



అభంగపట్నం పంచాయతీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ: మండలంలోని ప్రతి గ్రామానికి పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుతో సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాస్గుబండతండా, అయ్యవారిపల్లి, ఉబ్బడితండా, పల్గుతండా, రాజీవ్‌నగర్‌తండాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు, మోదీపూర్‌లో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం నల్లవల్లి ప్రధాన రహదారిపై లైట్లను, స్టేజీ వద్ద ప్రాంగణాన్ని, అభంగపట్నంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ జయరాములు, తహసీల్దార్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లపుడితే రూ. ఐదువేలు..

ఉబ్బడతండాలో సర్పంచ్ శాంతి ఆడపిల్ల పుట్టిన వారికి రూ.ఐదువేల నజరానాను ఇవ్వడంపై ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రశంసించారు. ఆదివారం చెక్కును లబ్ధిదారుకు అందజేశారు.

కొనసాగిన ‘స్వచ్ఛతాహీ సేవ’



పెద్దర్పల్లిలో అడిషనల్ కలెక్టర్ యాదయ్య



పిల్లలమర్రి పరిసరాల్లో ఊడుస్తున్న ఎన్‌సీసీ వలంటీర్లు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ‘స్వచ్ఛతాహీ సేవ’లో భాగంగా రెండోరోజు ఆదివారం మొత్తం 11 వార్డులలో శుభ్రం చేశారు. పారిశుద్ధ్య కార్మికులు 1వ వార్డులోని తిమ్మసానిపల్లి, డైట్ కళాశాలతో పాటు 3, 16, 21, 22, 33, 35, 43, 45, 47, 48వ వార్డులలో రోడ్లను ఊడ్చి, చెత్తను సేకరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవీందర్‌రెడ్డి, గురులింగం, వాణీకుమారి, ఏఎస్‌ఓ సలీంతో పాటు మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

హన్వాడ: మండలపరిధిలోని పెద్దర్పల్లిలో ఆదివారం నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై శ్రమదానం చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సర్పంచ్ వెంకన్న, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, ఎంపీఓ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో..

పిల్లలమర్రిలో చెత్త సేకరణ..

జిల్లా కేంద్రానికి సమీపంలోని పిల్లలమర్రిలో ఆదివారం మున్సిపల్, ఎన్‌సీసీ అధికారుల ఆధ్వర్యంలో ‘స్వచ్ఛతాహీ సేవ’ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి రోడ్లను ఊడ్చడమే గాక పరిసరాల్లో చెత్తను సేకరించారు. అనంతరం కోయిల్‌కొండ ఎక్స్‌రోడ్‌లోని డంపింగ్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు శ్రీచరణ్, ఎస్‌బీఎం కన్సల్టెంట్ సుమిత్‌రాజ్‌తో పాటు ఎన్‌సీసీ వలంటీర్లు పాల్గొన్నారు.

పీయూలో..

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వీసీ, కోఆర్డినేటర్ ప్రవీణ, ఎంఈడీ ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్, రవికుమార్, అర్జున్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంవీఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మావతి, రాఘవేంద్రరెడ్డి, స్వరూప్, నిరంజన్‌గౌడ్, నాగరాజు, ఖాదర్‌వలీ పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్: కౌకుంట్లలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: ప్రధాని పిలుపు మేరకు ఆదివారం మండలంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలోనూ, సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు, ఆస్పత్రి, పోలీసు స్టేషన్ ఆవరణలోనూ కార్యక్రమం చేపట్టారు.



కౌకుంట్లలో..

స్టేషన్ మహబూబ్‌నగర్: పాలమూరు రెడ్డిసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: పట్టణంలోని దర్గా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ రాందాసు, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డీసీసీ బ్యాంకు ఉద్యోగులు పోలీసు స్టేషన్ సమీపంలో కార్యక్రమం చేపట్టారు. బ్యాంకు డైరెక్టర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ వెంకటాచారి, హెడ్ ఆఫీస్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం



కుచ్చర్‌కల్‌లో పల్లెదవాఖాన ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రాజాపూర్: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుచ్చర్‌కల్‌లో పల్లెదవాఖానా, ఎస్సీ కమ్యూనిటీ భవనం, ముదిరాజ్ కమ్యూనిటీ భవనం ప్రారంభించారు. రాజాపూర్‌లో గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేసి అనంతరం సమావేశంలో మాట్లాడారు. గతంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలమూరు జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వలస పోయే వారని అన్నారు. ప్రస్తుతం పరిస్థితి మారిందని.. ఇతర ప్రాంతాల వారు ఉపాధి కోసం తెలంగాణాకు వస్తున్నారని పేర్కొన్నారు. పనిచేసే నాయకుడికి అండగా నిలవాలని కోరారు. అనంతరం మల్లేపల్లి, తిర్మలాపూర్ గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు పెద్దఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, సర్పంచ్ సుధారాణిగౌడ్, ఎంపీపీ సుశీల, దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యూరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డుకు నిధులు మంజూరు..

మల్లేపల్లి శివారులోని సోమ్లాతండాకు బీటీరోడ్డు ఏర్పాటుకు రూ.కోటీ పది లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తండా యువకులు సతీష్‌రాథోడ్, రాజునాయక్, రఘునాయక్, బోజ్యా, సంజీవులు, రాజేందర్ తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నవాబుపేట: కొండాపూర్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు నర్సిములు, జిల్లా నాయకులు నాగిరెడ్డి, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిన నాయకులు



నవాబుపేట నుంచి తరలిన నాయకులు

సాక్షి నెట్‌వర్క్: ప్రధాని నరేంద్ర మోదీ సభకు ఆదివారం గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు.

నవాబుపేట నుంచి మండల అధ్యక్షుడు రాజు, జిల్లా నాయకులు యాదయ్య, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ నుంచి మండల అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు.

మహమ్మదాబాద్ నుంచి మండల అధ్యక్షుడు కుర్వ కృష్ణ ఆధర్యంలో కార్యక్రమం చేపట్టారు.

నూతన కమిటీ ఎన్నిక

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూ స్వేరో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సురేందర్, కార్యదర్శిగా శ్రావణి, మహిళా విభాగ కార్యదర్శి అరుణ తదితరులు ఎన్నికైనట్లు స్వేరో రాష్ట్ర నాయకుడు రూప్‌సింగ్ తెలిపారు.

జడ్చర్లలో నేటి కార్యక్రమాలు

జడ్చర్ల టౌన్: మాజీ ఎమ్మెల్యే కొత్తకేశవులు జయంతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.

రక్తదాన శిబిరం..

మహాత్మగాంధి, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతితో పాటు, మహాలక్ష్మి సేవాట్రస్టు నిర్వాహకుడు చిత్తనూరి ఈశ్వర్ జన్మదినం పురస్కరించుకుని సోమవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చిత్తనూరి రామకృష్ణ తెలిపారు. ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వివరించారు.

గాంధీజయంతి వేడుకలు..

మహాత్ముడి జయంతి పురస్కరించుకుని పాతబజార్ గాంధీ విగ్రహం వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ తెలియజేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు హాజరవుతారని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

పుస్తకావిష్కరణ..

కవి, ఆంగ్ల ఉపన్యాసకులు జానకిరాములు గౌడ్ రచించిన సిరాచుక్క పుస్తకావిష్కరణ సోమవారం నిర్వహిస్తున్నట్లు జాతీయ సాహిత్య పరిషత్ పట్టణ అధ్యక్షురాలు చిగుళ్లపల్లి పద్మలీల తెలియజేశారు.

సోనియాగాంధీ రుణం తీర్చుకోండి



బాలానగర్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అనిరుధ్‌రెడ్డి

బాలానగర్: అమరుల ఆత్మ బలిదానాలతో చలించిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని 37 గ్రామాల అధ్యక్షులు, బూత్‌కమిటీ సభ్యులతో ప్రత్యేక భేటీ నిర్వహించారు. పార్టీ అధికారంలోకి రావడానికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 6 గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. కష్టపడితే ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, దత్తాత్రేయ, అరుణ్ కుమార్ రెడ్డి, రఫీక్, నర్సింహా రెడ్డి, రాఘవేందర్ యాదవ్, రాజేశ్వర్‌రెడ్డి, భాస్కర్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గణపయ్య నిమజ్జనం..

దేవరకద్ర రూరల్: కౌకుంట్లలో చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో కోలాటం, భజన కీర్తనల ఆలపన, నృత్యాలు ఆకట్టుకున్నాయి. జెడ్పీటీసీ అన్నపూర్ణ, సర్పంచ్ స్వప్న, వైస్ ఎంపీపీ సూజాత, ఎంపీటీసీ కిష్టన్న, మండల నాయకులు కిషన్‌రావు, అబ్దుల్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



గాధిర్యాల్‌లో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

హన్వాడ: టంకరలో గణేష్ నిమజ్జనోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా లడ్డూవేలం నిర్వహించారు. పెద్ద చెరువులో గణనాథున్ని నిమజ్జనం చేశారు. సర్పంచ్ అచ్చన్న, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల పరిధిలోని గాధిర్యాల్‌లో ఆదివారం గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా గణనాథుల ఊరేగింపు, లడ్డూ వేలం నిర్వహించారు. అనంతరం ఊర చెరువులో విగ్రహాల నిమజ్జనం చేపట్టారు.



టంకరలో..



కౌకుంట్లలో కోలాటం వేస్తున్న మహిళలు